https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 9
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
గురువారం / అక్టోబర్ 20 / 2022
https://vijayamdaily.com



# పత్రాలెందుకు..! పైసలివ్వూ..?






- **ముత్తగూడెం చెక్ పోస్ట్ వద్ద పైసల వసూళ్లు..?**
- **ఎన్నో ఏళ్ల నుంచి మస్తుగా నడుస్తున్న దందా..?**
- **'విజయం' నిఘాకు చిక్కిన కొన్ని ఆధారాలు**
- **ఆరోపణలు వినిపిస్తున్న పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు**

**(విజయంన్యూస్- నిఘావిభాగం):** అది రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్.. అక్కడ నుంచి మస్తుగా లారీలు హెవీలోడెడ్‌తో వెళ్తుంటాయి.. ఈ క్రమంలో చెక్ పోస్ట్ వద్ద అధికారులు, ఉద్యోగులు వాహనాలను తనిఖీలు చేసి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాల్సి ఉంటుంది.. కానీ అక్కడదేమి లేదంటా..? పత్రాలు లేకపోయిన సరే..పైసలుంటే చాలంటున్నరు అక్కడ జనం.. ఎన్నో ఏళ్ల సంది ఈ బాగోతం నడుస్తుందంటా..? అక్కడ మంది మస్తుగా చెబుతున్నరు..? పోయినేడాది కూడా గిట్లనే ఆరోపణలొచ్చినయంటా..? అయినప్పటికి ఏ ఒక్కళ్లు పట్టించుకోలేదంటా..? కనీసం గటు చూసిన దాఖలాలు లేవంటా..?మస్తుగా దందా చేస్తన్నరు అంటూ ప్రజలు ఆరోపిస్తున్న పరిస్థితి ఏర్పడింది.. గేవలైనా విలేకర్లు.. రాజకీయ నాయకులు.. ప్రజాప్రతినిధులు అడిగితే చేతిలో గవ్వలు పెట్టి నోరు మూపిస్తున్నరంటా..? దీంతో విజయం దినపత్రిక టీమ్, విజయం టీవీ బృందం రంగంలోకి దిగింది.. అక్కడ నిఘా వేసింది.. దీంతో అసలు నిజం బయటపడింది.. లారీలు ఆపిన డ్రైవర్లు కాగితాలు కాకుండా కాసులు తీసుకపోతున్న పోటోలను విజయం క్లిక్ మనిపించింది. అసలు అక్కడేం జరుగుతుందో..? ఒక సారి చూద్దామా..?

ఖమ్మం జిల్లా..పెనుబల్లి మండలం.. ముత్తగూడెం గ్రామ.. సరిహద్దున తెలంగాణ రాష్ట్ర అతి ముఖ్యమైన సరిహద్దున ఆర్టీఏ తనిఖీ కేంద్రంలో. కాసుల పరంపర కొనసాగుతూనే ఉంది.. నిత్యం వేలాది లారీలతో, ట్రక్కులతో హెవీ లోడెడ్ వెహికల్స్, తెలంగాణ నుంచి ఏపీలోకి వెళుతుంటాయి. అంతర్ రాష్ట్రా రవాణా వాహనాలన్ని ఇటువైపు నుంచే వెళుతుంటాయి.. చేపలు, ధాన్యం, ఇనుప,ఇసుక ఇటువైపు నుంచి వెళ్తుంటాయి.. అత్యధిక ఆదాయం వచ్చే చెక్ పోస్ట్ కూడా ఇదే.. ఇతర రాష్ట్రాలకు రవాణా జరిగే సరిహద్దు చెక్ పోస్టు ఇది. ప్రభుత్వ అనుమతి ఉన్నవి, అనుమతి లేనివి, ఇతర అక్రమ రవాణా అంతా ఇటువైపు నుంచే కొనసాగుతుంటాయనే ప్రచారం జరుగుతుంది. ఇదే అక్కడ ఆర్టీఏ కేంద్రంలో ఉన్న అధికారులకు కాసుల వర్షాన్ని కురిపిస్తుంది.. పైసలుంటే చాలు కాగితాలు మాకొద్దు అర నిమిషంలో ఆర్టీఏ చెక్ పోస్ట్ దాటిస్తున్న అధికారులు.. ఇన్ని సంవత్సరాలైనా పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం..? ఎందుకిలా జరుగుతుంది అని అడగ్గా..అక్కడున్న వారు? ఎవరికి వెళ్లాల్సింది వాళ్ళకి వెళుతుంది, ఇంకా ఎవరికి భయపడాలి అన్నట్లుగా దబాయిస్తున్నరు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి మస్తు పైసలు పంపిస్తున్నమన్నట్లు మాట్లాడుతున్నరంటా..? తెలంగాణ ఆర్టీఏ తనిఖీ కేంద్రంలో ఇంత దర్జాగా అవినీతి జరుగుతున్న, స్థానికులు, ప్రజలు ఆరోపిస్తున్న పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. మినిమం జీఎస్టీ తరహాలో డబ్బులు వసూల్ కి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.. ఎందుకు పట్టించుకోవడం లేదు.. ఇందులో ఎవరి పాత్ర ఎంత.. తనిఖీ చేసేది ఎప్పుడు అనేది అర్థం కాని పరిస్థితి. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు చోద్యం చూస్తున్నారంటూ స్థానికులు, సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు. మరీ ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? వేచి చూద్దాం.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
# పోలీసుల పనితీరు భేష్

**తెలంగాణ- ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసగుప్పలో పర్యటించిన డీజిపి ఎం.మహేందర్ రెడ్డి**

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 19 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి ఐపీఎస్ చర్ల మండలంలోని పూసుగుప్పలో నూతనంగా నిర్మితమవుతున్న సీఆర్పీఎఫ్ క్యాంప్‌ను సందర్శించారు.ముందుగా హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి పూసుగుప్పకు చేరుకున్న డీజీపీ గారికి జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.డీజీపీతో పాటు అడిషనల్ డీజీ గ్రేహౌండ్స్ కె.శ్రీనివాసరెడ్డి ఐపిఎస్, నార్త్ జోన్ అడిషనల్

- మిగతా 2లో





# మునుగోడు గెలుపే లక్ష్యంగా ముందుకు

- **జోరుగా పువ్వాడ దళం ప్రచారహోరు**
- **పక్కా ప్రణాళికతో మునుగోడులో మంత్రి మకాం**


**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 19(విజయంన్యూస్):** మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. మంత్రికి ఓ యూనిట్ బాధ్యతలను అప్పగించగా స్థానిక నేతలతో కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికెళ్లి తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.గురిపెట్టిన బాణంలాంటి వ్యూహం, కాలాన్ని సైతం మార్చగల కర్తవ్యం, మంత్ర ముగ్ధం చేసే మాట, పరిణత, ఉద్దండుల్ని మించిన రాజకీయ చతురత ఇవన్నీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లో మెండుగా ఉన్నందున వాటిని ఈ ఎన్నికలో గెలుపు అస్త్రాలుగా మంత్రి ప్రయోగిస్తారు అని పువ్వాడ అనుచరగణం ద్వారా తెలుస్తోంది. తన చాణక్యం, వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచనలో మంత్రి అజయ్ ఇప్పటికే నిమగ్నమయ్యారు అని పేర్కొన్నారు.

**ముమ్మరంగా ప్రచారంలో పువ్వాడ గులాబీదళం**

నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికకు నగారా మోగిన నేపథ్యంలో

- మిగతా 2లో







# పత్రాలెందుకు..!
# పైసలివ్వూ..?







- ముత్తగూడెం చెక్ పోస్ట్ వద్ద పైసల వసూళ్లు..?
- ఎన్నో ఏళ్ల నుంచి మస్తుగా నడుస్తున్న దందా..?
- 'విజయం' నిఘాకు చిక్కిన కొన్ని ఆధారాలు
- ఆరోపణలు వినిపిస్తున్న పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్న జిల్లా అధికారులు

**(విజయంన్యూస్- నిఘావిభాగం):** అది రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్.. అక్కడ నుంచి మస్తుగా లారీలు హెవీలోడెడ్‌తో వెళ్తుంటాయి.. ఈ క్రమంలో చెక్ పోస్ట్ వద్ద అధికారులు, ఉద్యోగులు వాహనాలను తనిఖీలు చేసి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాల్సి ఉంటుంది.. కానీ అక్కడదేమి లేదంటా..? పత్రాలు లేకపోయిన సరే..పైసలుంటే చాలంటున్నరు అక్కడ జనం.. ఎన్నో ఏళ్ల సంది ఈ బాగోతం నడుస్తుందంటా..? అక్కడ మంది మస్తుగా చెబుతున్నరు..? పోయినేడాది కూడా గిట్లనే ఆరోపణలొచ్చినయంటా..? అయినప్పటికి ఏ ఒక్కళ్లు పట్టించుకోలేదంటా..? కనీసం గటు చూసిన దాఖలాలు లేవంటా..?మస్తుగా దందా చేస్తన్నరు అంటూ ప్రజలు ఆరోపిస్తున్న పరిస్థితి ఏర్పడింది.. గేవలైనా విలేకర్లు.. రాజకీయ నాయకులు .. ప్రజాప్రతినిధులు అడిగితే చేతిలో గవ్వలు పెట్టి నోరు మూపిస్తున్నరంటా..? దీంతో విజయం దినపత్రిక టీమ్, విజయం టీవీ బృందం రంగంలోకి దిగింది.. అక్కడ నిఘా వేసింది.. దీంతో అసలు నిజం బయటపడింది.. లారీలు ఆపిన డ్రైవర్లు కాగితాలు కాకుండా కాసులు తీసుకపోతున్న పోటోలను విజయం క్లిక్ మనిపించింది. అసలు అక్కడేం జరుగుతుందో..? ఒక సారి చూద్దామా..?

ఖమ్మం జిల్లా..పెనుబల్లి మండలం.. ముత్తగూడెం గ్రామ.. సరిహద్దున తెలంగాణ రాష్ట్ర అతి ముఖ్యమైన సరిహద్దున ఆర్టీఏ తనిఖీ కేంద్రంలో. కాసుల పరంపర కొనసాగుతూనే ఉంది.. నిత్యం వేలాది లారీలతో, ట్రక్కులతో హెవీ లోడెడ్ వెహికల్స్, తెలంగాణ నుంచి ఏపీలోకి వెళుతుంటాయి. అంతర్ రాష్ట్రా రవాణా వాహనాలన్ని ఇటువైపు నుంచే వెళుతుంటాయి.. చేపలు, ధాన్యం, ఇనుప,ఇసుక ఇటువైపు నుంచి వెళ్తుంటాయి.. అత్యధిక ఆదాయం వచ్చే చెక్ పోస్ట్ కూడా ఇదే.. ఇతర రాష్ట్రాలకు రవాణా జరిగే సరిహద్దు చెక్ పోస్టు ఇది. ప్రభుత్వ అనుమతి ఉన్నవి, అనుమతి లేనివి, ఇతర అక్రమ రవాణా అంతా ఇటువైపు నుంచే కొనసాగుతుంటాయనే ప్రచారం జరుగుతుంది. ఇదే అక్కడ ఆర్టీఏ కేంద్రంలో ఉన్న అధికారులకు కాసుల వర్షాన్ని కురిపిస్తుంది.. పైసలుంటే చాలు కాగితాలు మాకొద్దు అర నిమిషంలో ఆర్టీఏ చెక్ పోస్ట్ దాటిస్తున్న అధికారులు.. ఇన్ని సంవత్సరాలైనా పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం..? ఎందుకిలా జరుగుతుంది అని అడగ్గా..అక్కడున్న వారు? ఎవరికి వెళ్లాల్సింది వాళ్ళకి వెళుతుంది, ఇంకా ఎవరికి భయపడాలి అన్నట్లుగా దబాయిస్తున్నరు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి మస్తు పైసలు పంపిస్తున్నమన్నట్లు మాట్లాడుతున్నరంటా..? తెలంగాణ ఆర్టీఏ తనిఖీ కేంద్రంలో ఇంత దర్జాగా అవినీతి జరుగుతున్న, స్థానికులు, ప్రజలు ఆరోపిస్తున్న పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. మినిమం జీఎస్టీ తరహాలో డబ్బులు వసూల్ కి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.. ఎందుకు పట్టించుకోవడం లేదు.. ఇందులో ఎవరి పాత్ర ఎంత.. తనిఖీ చేసేది ఎప్పుడు అనేది అర్థం కాని పరిస్థితి. ఇంత జరుగుతున్న జిల్లా అధికారులు చోద్యం చూస్తున్నారంటూ స్థానికులు, సామాజిక కార్యకర్తలు మండిపడుతున్నారు. మరీ ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా..? వేచి చూద్దాం.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
# పోలీసుల పనితీరు భేష్

**తెలంగాణ- ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసగుప్పలో పర్యటించిన డీజిపి ఎం.మహేందర్ రెడ్డి**

**భద్రాద్రికొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 19 (విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డిజిపి ఎం.మహేందర్ రెడ్డి ఐపీఎస్ చర్ల మండలంలోని పూసుగుప్పలో నూతనంగా నిర్మితమవుతున్న సీఆర్పీఎఫ్ క్యాంప్‌ను సందర్శించారు.ముందుగా హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి పూసుగుప్పకు చేరుకున్న డీజీపీ గారికి జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.డీజీపీతో పాటు అడిషనల్ డీజీ గ్రేహౌండ్స్ కె.శ్రీనివాసరెడ్డి ఐపిఎస్, నార్త్ జోన్ అడిషనల్

- మిగతా 2లో





# మునుగోడు గెలుపే లక్ష్యంగా ముందుకు

- జోరుగా పువ్వాడ దళం ప్రచారహోరు
- పక్కా ప్రణాళికతో మునుగోడులో మంత్రి మకాం

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 19(విజయంన్యూస్):** మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. మంత్రికి ఓ యూనిట్ బాధ్యతలను అప్పగించగా స్థానిక నేతలతో కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికెళ్లి తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.గురిపెట్టిన బాణంలాంటి వ్యూహం, కాలాన్ని సైతం మార్చగల కర్తవ్యం, మంత్ర ముగ్ధం చేసే మాట, పరిణత, ఉద్దండుల్ని మించిన రాజకీయ చతురత ఇవన్నీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లో మెండుగా ఉన్నందున వాటిని ఈ ఎన్నికలో గెలుపు అస్త్రాలుగా మంత్రి ప్రయోగిస్తారు అని పువ్వాడ అనుచరగణం ద్వారా తెలుస్తోంది. తన చాణక్యం, వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచనలో మంత్రి అజయ్ ఇప్పటికే నిమగ్నమయ్యారు అని పేర్కొన్నారు.

**ముమ్మరంగా ప్రచారంలో పువ్వాడ గులాబీదళం**

నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికకు నగారా మోగిన నేపథ్యంలో

- మిగతా 2లో



# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

- లేదంటే ఆందోళన తప్పదు
- టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి విరహత్‌ఆలీ
- సమస్యల పరిష్కారానికి కార్యాచరణ : రాంనారాయణ
- టియుడబ్ల్యూజె ఐజెయులో భారీ చేరికలు

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 19(విజయంన్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియుడబ్ల్యూజె ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహస్‌ఆలీ హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల పాలక వర్గాలు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నాయని ఆయన ఆరోపించారు. టియుడబ్ల్యూజె ఐజెయు ఖమ్మంజిల్లా విస్తృత స్థాయి




సమావేశం బుధవారం స్థానిక కోణార్క్ , హెూటల్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విరహా ఆలీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందించడంలో వివక్ష ప్రదర్శిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తొలి దశలోనే జర్నలిస్టులకు అందించేందుకు టియుడబ్ల్యూజె ఐజెయు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా అక్రిడేషన్ల విషయంలో కొందరు డిపిఆర్‌వోలు వ్యక్తిగత వ్యవహారంగా భావిస్తూ అర్హులైన జర్నలిస్టులకు అందించ డంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులను అందించాలని విరహస్‌ఆలీ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల నివాస స్థలాల గురించి అనేక దశాబ్దాలుగా పోట్లాడుతున్నామని అయినా ప్రభుత్వాల్లో కదలిక లేదని ఇటీవల సుప్రీంకోర్టు కూడా సానుకూల తీర్పును ఇచ్చిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరగాలని ఆయన కోరారు. కొన్ని సంఘాలు ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని కానీ టియుడబ్ల్యూజె ఐజెయు నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. రైల్వేపాసుల విషయంలో కూడా కేంద్రమంత్రిని కలిసి సానుకూల ఆదేశాలు వచ్చే విధంగా చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో సరైన రీతిలో అమలు జరగడం లేదని విరహత్ అలీ తెలిపారు. ఐజెయు ఆధ్వర్యంలో త్వరలోనే జర్నలిస్టులకు శిక్షణా తరగతులు, జీవితబీమా, ఆరోగ్య బీమా లాంటి వాటిని ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐజెయు ఏకైక ఎజెండా అన్నారు.

**సమస్యల పరిష్కారానికి కార్యాచరణ : రాంనారాయణ**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి గత అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదని ఆందోళన కార్యాచరణను ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. పూర్తి స్థాయిలో అక్రిడేషన్లు అందడం లేదని హెల్త్ కార్డులు నాలుక గీసుకునేందుకు కూడా పనికి రావడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం పక్షాన ఆరోగ్య బీమా, ఇండ్ల స్థలాలు, ఇండ్ల సాధన కోసం బహుముఖ పోరాటాలను చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో నవంబరు మొదటి వారం తర్వాత ఖమ్మంజిల్లాలో సానుకూల ప్రకటనలు రాని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామన్నారు. జర్నలిస్టులు సైతం వృత్తి నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేయాలని ఆయన సూచించారు.

జర్నలిస్టు హక్కులను సాధించి పెట్టడంలో టియుడబ్ల్యూజె ఐజెయు



ముందు వరుసలో నిలిచిందని సుదీర్ఘ చరిత్ర కలిగిన సంఘం మున్ముందు కూడా సమస్యల పరిష్కారానికి పోరాట మార్గాన్ని ఎంచుకుంటుందని రాంనారాయణ తెలిపారు.



**టియుడబ్ల్యూజె(ఐజెయు)లో భారీ చేరికలు**

**వివిధ సంఘాల నుండి పలువురు జర్నలిస్టులు విరహాఅలీ సమక్షంలో చేరిక**

ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 19(విజయంన్యూస్): తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజెయు)లో పెద్ద సంఖ్యలో సభ్యులు చేరారు. బుధవారం ఖమ్మంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విరహ స్ఎలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ సమక్షంలో పలువురు జర్నలిస్టులు సంఘంలో చేరారు. నామ పురుషోత్తం, యలమందయ్య, శ్రీనివాస్ తదితరులతో కలిసి 30 మంది టీయుడబ్యూజె టిజెఎఫ్ సంఘం నుంచి ఐజెయులో చేరారు. అదేవిధంగా సూర్య దినపత్రిక నుంచి పగడాల మధు, మేడి రమేష్, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరుల ఆధ్వర్యంలో 25 మంది జర్నలిస్టులు విరహాఅలీ, రాంనారాయణ సమక్షంలో ఐజెయులో చేరారు. గండారపు రామారావు, చల్లా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 10 మంది జర్నలిస్టులు ఐజెయు నేతల సమక్షంలో సంఘంలో చేరారు. ఈ సందర్భంగా విరహ 1లీ, రాంనారాయణ మాట్లాడుతూ వివిధ సంఘాల నుండి ఐజెయులో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నా మని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అందరం కలిసి పోరాడ దామన్నారు. ప్రభుత్వ పథకాలైన దళితబంధు సహా వివిధ పథకాలను అర్హులైన వారికి అందించాలనే డిమాండ్తో పోరాట కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జాతీయ సమితి సభ్యులు అమరవాది రవీంద్రశేషు, టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సంఘ బాధ్యులు సర్వనేని వెంకట్రావు, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి శివానంద, ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, వై. మాధవరావు, ఎస్కే ఖాదర్ బాబా, ఎస్సీ మోహినుద్దీన్, ఎన్. -వెంకట్రావు, సత్యనారాయణ, నామ పురుషోత్తం, మధు, మేడి రమేష్, పలువురు జిల్లా ఆఫీస్ బేరర్లు, వివిధ నియోజక వర్గాల బాధ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు

**కల్లూరు అక్టోబర్ 19 (విజయం -న్యూస్):** కల్లూరు పట్టణంలో చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్ వారికీ, కులవృత్తి దారులకు అడ్వకసి మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ నిరోషా మాట్లాడుతూ..గ్రామం లోని ప్రజలుకు సుఖవ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని తెలియ జేశారు.ప్రతి ఒక్కరు కూడా ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు,సుఖవ్యాధులపై అవగా హన కలిగి ఉండాలని తెలియజేశారు.గ్రామ ప్రజలు అందరుకుడా రెండు డోసుల వ్యాక్సిన్, మాస్క్ దరిస్తూ భౌతిక దూరం పాటించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వై జర్ నిరోశ,లింక్ వర్కర్ అనిల్ కుమార్,ఆటో యూనియన్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నా రు.

# పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ సీతారామిరెడ్డి

**తల్లాడ అక్టోబర్ 19 విజయం న్యూస్:** తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ




సందర్భంగా పశువైద్యులు పశువులకు సంబంధించిన గర్భధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. అనంతరం సర్పంచ్ సీతారామరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ముత్తారెడ్డి, నాయకులు శీలం వెంకటనారాయణ రెడ్డి, బండి బాలసౌరి, శీలం అంజిరెడ్డి, గోపాల మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

## ఎమ్మార్వోకి గిరిజనుల తరపున

# ప్రత్యేక ధన్యవాదాలు..

- భారతీయ సర్వ సమాజ్ మహాసంగ్

**సత్తుపల్లి అక్టోబర్ 19 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో భారతియ సర్వ సమాజ్ మహా సంఘ్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల అధ్యక్షులు సూరే సీతారాముల అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు ప్రభుత్వం కట్టించి ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం సొంత స్థలం ఉన్న ప్రతి ఒక్కరికీ 3,00,000/-



రూపాయలు ఇవ్వాలి, పోడు భూములకు పట్టా హక్కులు కల్పించాలని శాంతియుత ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తాసిల్దార్ బయటకొచ్చి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని గతంలోని ఎవరెవరికి ఇల్లు అనే రిపోర్టు ఎవరెవరికి ఏమి సమస్యలు ఉన్నాయి అనే రిపోర్టు రాశామని, కలెక్టర్ కి కూడా పంపించామని మేమున్నది మీకోసమేనని మీరే సమస్య మీద నా దృష్టికి తీసుకువచ్చిన ఆ సమస్యను పరిష్కరించడా నికి ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటామని తాసిల్దార్ హామీ ఇచ్చారు. గిరిజనులు తరపున భారతీయ సర్వ సమాజ్ మహా సంఘ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామేలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళ అధ్యక్షురాలు ఈసం నాగలక్ష్మి,ఆళ్ళపల్లి మండల అధ్యక్షులు కొమరం హరే రామకృష్ణ,ఆళ్ళపల్లి మండల కార్యదర్శి గోగ్గెల లక్ష్మయ్య,గుండాల మండల అధ్యక్షులు చింతల బాలకృష్ణ,పడిగా ఎర్రయ్య,పూనెం సురేష్, పూనెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో స్వర్ణ అమృత ప్రశాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్

**ఖమ్మం కార్పోరేషన్, అక్టోబర్ 19(విజయంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 41 వ డివిజన్ నందు దీర్ఘాయువు ఆయుర్వేద కేంద్ర శ్రీ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి దివ్య ఆశీస్సులతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణ అమృత ప్రశాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు




నీరజ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 4 రోజుల వయసు నుండి 16 సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు స్వర్ణ అమృత ప్రశాన ఆయుర్వేద మందును తయారు చేయించి పంపిణీ చేస్తున్నారు గత 7,8 సంవత్సరాల నుంచి పంపిణీ చేయడం జరుగుతుందని, మన దగ్గర కూడా అందరికీ అందించాలనే ఉద్దేశంతో ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ప్రతి పిల్ల వాడికి రెండు చుక్కలు వేస్తారు. ఇలా 21 సారి వేయంచు కోవాలి పిల్లలలో రోగానిరోధక శక్తి ని జ్ఞాపాక శక్తి ని ఎలారిజి నుంచి రాక్షణ పెంచుతుందాని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సీనియర్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ, పోలాస్ శ్రీనివాస్, వికాస తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ లేకుంటే తెలంగాణే లేదు

- స్వలాభం కోసమే కోమటిరెడ్డి పార్టీ మారిండు
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- బీజేపీ ముక్త్‌భారత్ కేసీఆర్‌తోనే సాధ్యం



**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 19(విజయంన్యూస్):** ఎన్నికల్లో మోసపోతే గోసపడుతామని డబ్బు మదంతో విర్రవీగుతున్న రాజగోపాల్‌రెడ్డికి ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కొరటికల్ గ్రామంలో మంత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి స్థానిక మహిళలు ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు ఆయన నుదుట కుంకుమ దిద్ది హారతి పట్టారు. డప్పు కళాకారుల డప్పుల దరువులు, బ్యాండ్ వాయిద్యాలు యువకుల కేరింతల నడుమ విస్తృతంగా ప్రచారం సాగించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వార్థం కోసమే రాజీనామా చేసిండని, కాంట్రాక్టుల కోసమే పార్టీ మారిండని ధ్వజమెత్తారు. ప్రజలను ఒకసారి మోసం చేసిన రాజగోపాల్ రెడ్డికి మళ్ళీ మళ్ళీ మోసం చేసే అవకాశం ప్రజలు ఇవ్వరని తెలిపారు. ఫ్లోరైడ్ వల్ల ట్యాంకర్లతో నీళ్లు మోసుకొని ఎంత బాధ పడ్డామో మునుగోడు ప్రజలు గుర్తు తెచ్చుకోవాలి అని ఫ్లోరైడ్ బాధతో అంగవైకల్యం కలిగిన బాధితులు ఇంకా మన కళ్ళముందే ఉన్నారన్నారు. నల్గొండకు ఫ్లోరైడ్ సమస్యను తీర్చిన కేసీఆర్ రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ లేకపోతే స్వరాష్ట్రం తెలంగాణే లేదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. అలాంటి కేసిఆర్ తోనే బీజేపీ ముక్త్ భారత్ సాధ్యమని అభిప్రాయపడ్డారు. ఎన్నికలు అయిపోగానే ఢిల్లీ పార్టీ నాయకులు అక్కడికే లైన్ కట్టి వెళ్ళిపోతారు. ఇక్కడ ఉండేది కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన ఇంటి పార్టీని గెలిపించుకుంటే మునుగోడు అభివృద్ధి చెందుతుంది. మీ కళ్ళ ముందే ఉండే టీఆర్ఎస్ పార్టీ కావాలా..? ఎక్కడో ఢిల్లీలో ఉండే బీజేపీ కావాలా..? అనేది మునుగోడు ప్రజలు ఆలోచించాలన్నారు.

మునుగోడు ఎన్నికలు ఎందుకు వచ్చాయో అందరూ ఆలోచించాలి. ఎక్కడైనా సచ్చిపోతే ఉపఎన్నిక వస్తుంది. కానీ కాంట్రాక్టుకు రాజ గోపాల్‌రెడ్డి అమ్ముడుపోవడంతో మునుగోడులో బైపోల్ వచ్చింది అని మంత్రి పువ్వాడ అజయ్ విమర్శించారు.

# తుమ్మల వర్గీయులకు షాక్

- తుమ్మల కృషి కాదు ఎమ్మెల్యే కృషి ఫలితంగా సమస్య పరిష్కారం
- విలేకర్ల సమావేశంలో స్పష్టం చేసిన బాధిత రైతులు

**కూసుమంచి, అక్టోబర్ 19(విజయంన్యూస్):** కూసుమంచి మండలం లోని ధర్మతండా టూ గంగబండతండా వరకు ఎస్ఆర్ఎస్ పీ కెనాల్ నిర్మాణం విషయంలో కోర్టులో పంచాయతీ ఉండగా ఆ సమస్యను



పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పరిష్కరించి అక్కడ సుమారు 8వేల ఎకరాలకు సంబంధించిన రైతులకు న్యాయం చేశారని బాధిత రైతులు తెలిపారు. కాలువ సమస్యను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిష్కరించాని తుమ్మల వర్గీయులు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ (భక్త రామదాసు) బాధిత రైతు బెల్లంకొండ నాగన్నతన హొటల్లో రైతులు పాత్రికేయ సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే ఐదు సార్లు మాతో సమావేశమయ్యారని, నాలుగు సార్లు జిల్లా కలెక్టర్, ఆర్డీవోలను కలిసి, మమ్మల్ని సమావేశపరిచి న్యాయబద్ధంగా మేము కోరుకున్నట్లు రూ.15 లక్షలు ఇప్పించడానికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యే కృషికి రైతులుగా మేము ఎంతో రుణపడి ఉంటామని అన్నారు. మంగళవారం కొంతమంది సమావేశమై తుమ్మల కృషి వల్ల రూ.15 లక్షలు మంజూరు అయినట్టు చెప్పారని, ఇది ఎంతవరకు నిజం కాదని, దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తుమ్మల చేసి ఉంటే ఈ సమస్య 2016 లోనే పరిష్కారం అయ్యేదని, ఆనాడు మంత్రిగా ఉండి కూడా మమ్మల్ని పట్టించుకోని ఆయన నేడు ఆయనే చేశారని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ఎమ్మెల్యే వందల సంఖ్యలో ఫోన్ చేసేవారు- రైతుల తరపు లాయర్, బాధిత రైతులు 2016లో నా దృష్టికి తీసుకువచ్చారని, ఆనాడు సరైన సహకారం లేక సమస్యను పరిష్కరించలేకపోయానని ఎమ్మెల్యే గత రెండు సంవత్సరాల క్రితమే చెప్పారని అన్నారు. ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి బాధ్యత తీసుకొని రైతులతోనూ అధికారులతోనూ సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారని, ఎమ్మెల్యే చొరవతో ఒక ఎకరానికి రూ.15 లక్షల చొప్పున ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందన్నారు. శనివారం లోక్- అదాలత్‌లో పెట్టి తర్వాత ఎకరానికిరూ. 15 లక్షల చొప్పున ఆర్డీవోతో అవార్డు రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఇదంతా కందాళ ఉపేందర్ రెడ్డి కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ సమావేశంలో జర్పుల లచ్చిరం , జర్పుల శ్రీరామ్, తేజావత్ శీను, జర్పుల సీతారాములు, వడ్యా సీతారాములు, వడిత్య సోమల, బెల్లంకొండ వెంకన్న, బెల్లంకొండ నాగన్న ఇతరులు పాల్గొన్నారు.

# ధాన్యం, పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు ఆదేశించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 19(విజయంన్యూస్):** ధాన్యం, పత్తి కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్యం, పత్తి కొనుగోలుకు ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దిగుబడి అంచనాల మేరకు కొనుగోలుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో వానాకాలం-2022 లో 2 లక్షల 89 వేల 899 ఎకరాల్లో వరి పంట వేసినట్లు, ఇందులో 6 లక్షల 66 వేల 768 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి అంచనా ఉన్నట్లు ఆయన అన్నారు. అవసరమైన గన్ని బ్యాగులు, తేమ పరీక్ష, తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి కేంద్రం వద్ద రవాణాకు వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు లేకుండా సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వానాకాలం 2022-23 కి గాను జిల్లాలో 2 లక్షల 21 వేల 743 ఎకరాల్లో పత్తి సాగు చేపట్టగా, ఒక లక్షా 66 వేల 307 మెట్రిక్ టన్నుల



దిగుబడి అంచనా ఉందన్నారు. జిల్లాలోని 13 జిన్నింగ్ మిల్లులు, రోజుకు 4380 బేల్ల సామర్థ్యం కలవి ఉన్నాయన్నారు. గత సంవత్సరం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, ఈ సంవత్సరం 13 ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిన్నింగ్ మిల్లులతనిఖీలు చేసి, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, అగ్నిమాపక యంత్రాలు ఉన్నవి, పరిస్థితిపై నివేదిక సమర్పించాలన్నారు. సేకరణలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పత్తికి కనీస మద్దతు ధర, వానాకాలం 2022-23 నాణ్యత ప్రమాణాలపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా రవాణాధికారి కిషన్ రావు,జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, అదనపు డిసిపి ఏసి. బోస్, ఎసిపిలు ఆంజనేయులు, ప్రసన్న కుమార్, ఏఎంసి కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక

- గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా పెంకె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోకల శావణ్

**బూర్గంపహాడ్, అక్టోబర్ 19(విజయం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి గ్రామంలో బూర్గంపహాడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి కాంతారావు అధ్యక్షతన పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని బుధవారం ఎన్ను కోవడం జరిగింది. సోంపల్లి గ్రామ అధ్యక్షునిగా పెంకె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోకల శ్రావణ్, ఉపాధ్యక్షులు పండగ సత్యెందర్ కుమార్, కనుకు రాఘవులు, కోశాధికారి బర్ల ప్రభాకర్ రావు, కార్యవర్గ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఈ కార్యక్రమంలో పినపాక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తడికిమల్ల ప్రభు దాస్, మణుగూరు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగారపు రమేష్, సీనియర్ నాయకులు మేకల రవి, మణుగూరు ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి రావులపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి చెరుకు సుధా సోంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 11 కేజీల గంజాయి పట్టివేత

- ఇద్దరు అరెస్ట్

**ఏన్కూరు, అక్టోబర్ 19(విజయం న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న 11 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్న సంఘటన ఇది.



వివరాలు ఎలా ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఎస్ఐ సాయికుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఇదే సమయంలో భద్రాచలం నుంచి హైదరాబాద్ కు ఇద్దరు వ్యక్తులు తమ బైకులపై వస్తున్నారు. వారి ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా 11 కేజీల గంజాయి పట్టుబడింది. దీంతో వారిద్దరిని అదుపులోకి తీసుకొని, రెండు బైకులను సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.

## మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన యాదవ సంఘం నాయకులు

**తల్లాడ అక్టోబర్ 19 విజయం న్యూస్:** అఖిల భారత యాదవ మహాసభ ప్రచార పోస్టర్ ను గౌరవధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులుచిత్తారి సింహాద్రి యాదవ్ బుధవారం తల్లాడలో ఆవిష్కరించారు. ఈనెల 23 నా ఆదివారం నాడు బైపాస్ రోడ్డు ఖమ్మం లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని, జిల్లాలోని యాదవుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరపబడుతుందని, జిల్లా గొర్రెల మార్కెట్ యార్డ్ నిర్మాణం, నగదు బదిలీ పంపిణీ కార్యక్రమం, తదితర కార్యక్రమాలపై గొర్రెలు పెంపకం



దారుల సంఘాల అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించబడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశం లో వివిధ రాజకీయ పార్టీలలో పదవులు సాధించిన యాదవ ముఖ్యులకు సన్మాన కార్యక్రమం జరుపబడునని తెలియ జేశారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్, ప్రొఫెసర్ సింహాద్రి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తదితర ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా అఖిలభారత్ యాదవ్ మహాసభ నాయకులు తెల్లబోయిన వెంకట రమణ, పొదిలి సతీష్ దొంతబోయిన, యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాచబంటి పాపారావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దేగల సురేష్, గోపిదేశీ రాంబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయండి

- కారేపల్లి మండలంలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం,కారేపల్లి,అక్టోబర్ 19(విజయంన్యూస్):** జిల్లాలో పోడు భూముల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. కారేపల్లి మండలం ఏరుపల్లి రెవిన్యూ గ్రామం జమాల్ పల్లి అనుబంధ గ్రామంలో సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని ఆయన అన్నారు. జీవనాధారానికి గాను తరతరాలుగా అడవిలో నివసిస్తూ దానిపైనే ఆధారపడి జీవిస్తున్నప్పటికి ఎలాంటి నమోదిత హక్కులు లేనటువంటి అటవీ నివాస షెడ్యూల్ తెగల, ఇతర సాంప్రదాయ అటవీ నివీఘ్రసితుల హక్కులను గుర్తించి నమోదు చేయుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 94 గ్రామ పంచాయతీలకు సంబంధించి 132 ఆవాసాల్లో 18295 దరఖాస్తులు 42409,04 ఎకరాలకు హక్కు పత్రాలకు సంబంధించి సర్వే ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తులు ఎక్కువ ఉన్న గ్రామాలకు ఎక్కువ టీములు కేటాయించాలని, ప్రక్రియ వేగవంతానికి టీముల సంఖ్యను పెంచాలని ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి అయ్యేలా ప్రణాళికతో కార్యాచరణ చేయాలని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవుల సంరక్షణ చేయాలని, క్రొత్తగా పోడు చేపట్టవద్దని, ఎక్కడైనా జరిగితే అధికారుల దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రహదారి కిరువైపుల మొక్కలు నాటారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ



వి.వి. అప్పారావు, ఎడ్జివో ప్రకాశరావు, ఎస్ఆర్వోలు రాధిక, హరిప్రసాద్, కారేపల్లి మండల ఎంపిపి శకుంతల, ఎంపిడిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ కోట రవికుమార్, ఏరుపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు, ఎంపిటిసి రావూరి శ్రీను, అధికారులు తదితరులు ఉన్నారు.

# పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, అక్టోబర్ 19(విజయం న్యూస్):** బూర్గంపాడు మండలం కోయగూడెం పంచాయతీ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు బుధవారం



నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వేలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి సహాయ సహకారాలు అందించడంతో పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ఈ సందర్భంగా బూర్గంపాడు పాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ పోడు భూమలు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయని అన్నారు పోడు సాగుదారులకు హక్కు కలుగుతుంది అన్నారు.అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తారని పట్టాలు వచ్చిన రైతులకు రైతుబంధు పథకం అమలు చేయడం జరుగుతుంది అన్నారు.పోడు భూముల సమస్య పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగాకాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారని పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తారని అనేకసార్లు సమస్యలను సీఎం కి వివరించడం జరిగింది . దీంతో సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారం పోడు సర్వే జరుగుతుందన్నారు.త్వరలోనే సర్వే పూర్తి అవుతుందని పోడు సాగుదారులు ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తుపాకులు రామలక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్,గ్రామ పెద్దలు తుపాకులు రవి, ఉద్యమకారులు పోడియం నరేందర్,ఎఫ్ఆర్ సి కమిటీ సభ్యులు,ఆడవిశాఖ అధికారు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, పోడు రైతులు, బిఆర్స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనాల్టీ రద్దుచేసి,ఏరియర్స్ తక్షణమే చెల్లించాలి

- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్

**మణుగూరు అక్టోబర్ 19 (విజయం న్యూస్):** సెప్టెంబర్ 9 నుండి 26 వరకు సమ్మెలో పాల్గొన్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు నో వర్క్ నో పే గా ప్రకటించి పెనాల్టీ లను రద్దుచేసి, ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.

బుధవారం ఈ మేరకు స్థానిక జి ఎం కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ 18 రోజులు సమ్మె చేస్తే సింగరేణి యాజమాన్యం వేతనాలు పెంచకపోగా, పెనాల్టీలు విధిస్తామని కొందరు కాంట్రాక్టర్లు కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని ఆయన అన్నారు.సింగరేణి యాజమాన్యం సమ్మె కాలానికి నో వర్క్ నో పే అని సర్క్యులర్ విడుదల చేయకపోవడం వలన




కాంట్రాక్టర్లు బిల్లులు పెట్టలేక పోతున్నారని దీంతో కార్మికులు ఒక పక్క సమ్మె కాలంలో వేతనాలు నష్టపోయి, మరోపక్క సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.

కావున సింగరేణి యాజమాన్యం తక్షణమే నో వర్క్ నో పే సర్క్యులర్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 17 నెలల నుండి రావాల్సిన ఎరియర్స్ తక్షణమే చెల్లించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండీ గౌస్, కన్విఏన్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి డి కనకరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### జనగాం జిల్లాకు సర్దార్ పాపన్న జిల్లాగా

# నామకరణం చేయాలి

- గౌడ సంఘం అశ్వాపురం మండల నాయకుడు గంగరాజు గౌడ్ డిమాండ్.



**అశ్వాపురం అక్టోబర్19(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట లో ఈరోజు అశ్వాపురం గౌడ సంఘం నాయకుడు గంగరాజు గౌడ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం తన ప్రాణాలను ప్రాణంగా పెట్టిన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని ఆనాడు గోల్కొండ కోటపై విజయ పతాకం ఎగురవేయడం మే లక్ష్యంగా తుది వరకు పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అలాంటి వీరుని పేరును జనగాం జిల్లా కు పెట్టాలని జనగాం జిల్లాని సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్ల పైనుండి పడి మృతి చెందిన శాశ్త్ర వికలాంగులైన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని 560 జీవ ప్రకారం గౌడ కుటుంబాల జీవనోపాధి కోసం ఐదు నుంచి పది ఎకరాలు ల్యాండ్ లో తాటి ఈత చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం గౌడ్ సంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పోడు భూముల సర్వేలో పాల్గొన్న జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకులు

**అశ్వాపురం, అక్టోబర్ 19, (విజయం న్యూస్):** మండలం లోని కల్యాణపురం గ్రామంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఫారెస్ట్ కంపార్ట్మెంట్ 147 లో పోడు భూముల సర్వేలను ఫారెస్ట్ అధికారులతో కలిసి సర్వే నిర్వహించిన జడ్పిటిసి సుదిరెడ్డి సులక్షణ ,మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, మండల సీనియర్ నాయకులు




మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, చిలక వెంకట రామయ్య,గజ్జల లక్ష్మారెడ్డి, సుదిరెడ్డి గోపి రెడ్డి, ఉసా అనిల్ కుమార్, బోధ రామకృష్ణ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ,, మండల ఎస్టీ సెల్ కమిటీ అధ్యక్షులు కోర్సా దుర్గారావు, బిసి సెల్ కమిటీ అధ్యక్షులు మామిళ్ల కనీష్, యువజన నాయకులు సోయం శ్రీను, సయ్యద్ బాబీ బాబా, డేవిడ్, వెంకటేశ్వర్లు, సంపత్, సోమ్లా నాయక్,తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు

**పెనుబల్లి మండలం ఆక్టోబర్ 19(విజయం న్యూస్):** పెనుబల్లి మండలం,లంకసాగర్ పిహెచ్ సి పరిధిలోని, టేకులపల్లి గ్రామంలో చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో లోకల్ విలేజ్ లెవెల్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ నిరోషా మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరు ప్రబ లుతున్న వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత పరిశుభ్రతను,మంచి ఆహారపు అలవాట్లు ప్రతి ఒక్కరు కూడా ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని




తెలియజేశారు. గ్రామ ప్రజలు అందరుకుడా రెండు దోసుల వ్యాక్సిన్ తప్పకుండా వెపించుకోవాలి అని, మాస్క్ దరిస్తూ భౌతిక దూరం పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో: గ్రామ సర్పంచ్ జయమ్మ ,సుపర్ వైజర్ నిరోశ,లింక్ వర్కర్ అనిల్ కుమార్,సుధారాణి,ఏఎన్ఎమ్ శాంతమ్మ,నాగమణి,ఆశాలు వెంకటలక్ష్మి, మహాలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల అలయ్-బలయ్‌ను కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- రాష్ట్రంలో మాదిగలకు 12%రిజర్వేషన్లు పెంచాలి..
- ఎస్సీ/ఎస్టీ కమీషన్ చైర్మన్ మాదిగలకే ఇవ్వాలి..
- టిఎస్పిఎస్సి -లో సభ్యులుగా మాదిగలకు అవకాశం కల్పించాలి.
- గద్దల నాగేశ్వరరావు మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి..

**అశ్వాపురం, అక్టోబర్ 19(విజయం న్యూస్):** ఈ నెల 30న ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ హెూమ్ లో మాదిగ జేఏసీ వ్యవస్థాం కుడు, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి నాయ కత్వంలో జరిగే మాదిగల అలయ్-బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా అశ్వాపురం మండలం మల్లెలమడుగు ఎస్సీ కాలనీలో బుధవారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సర్వే చేపట్టాలని, మాదిగలకు 12% రిజర్వేషన్లు కల్పించాలని, మాదిగలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, టీఎస్పీఎస్సిలో మాదిగలకు సభ్యులుగా అవకాశం కల్పించాలని,ఎస్సీ/ఎస్టీ కమీషన్ చైర్మన్ పదవి మాదిగలకే ఇవ్వాలని, తెలంగాణలో ఒక యూనివర్సిటీ వీసీగా మాదిగలకు అవకాశం ఇవ్వాలని, రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయినా మాదిగలకు పద్నాలుగు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని,మాదిగ మాల మరియు ఉప కులాల కార్పొరేషన్‌ను విభజించాలని అనే డిమాండ్స్‌తో అలయ్-బలయ్ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ లకు చెందిన మాదిగ ఎమ్మెల్యేలు, ఎంపీలు,చైర్మన్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు హాజరౌతున్నారని తెలిపారు. కావునా ఈ కార్య



క్రమానికి మాదిగ జేఏసీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు, విద్యార్థులు,పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందా హుస్సేన్,ఇసంపల్లి పున్నారావు,మచ్చ నరసింహారావు, గాడిద మహేష్, కిరణ్, సురేష్, ప్రశాంత్, కృష్ణ, ముత్తయ్య, వెంకటి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన యాదవ సంఘం నాయకులు

**తల్లాడ అక్టోబర్ 19 విజయం న్యూస్:** అఖిల భారత యాదవ మహాసభ ప్రచార పోస్టర్ ను గౌరవధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, జిల్లా



యువజన అధ్యక్షులుచిత్తారి సింహాద్రి యాదవ్ బుధవారం తల్లాడలో ఆవిష్కరించారు. ఈనెల 23 నా ఆదివారం నాడు బైపాస్ రోడ్డు ఖమ్మం లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా విస్తృత సమావేశం జరుగుతుందని, జిల్లాలోని యాదవుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చ జరపబడుతుందని, జిల్లా గొర్రెల మార్కెట్ యార్డ్ నిర్మాణం, నగదు బదిలీ పంపిణీ కార్యక్రమం, తదితర కార్యక్రమాలపై గొర్రెలు పెంపకం దారుల సంఘాల అభివృద్ధి కార్యక్రమాలపై సమా వేశం నిర్వహించబడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలలో పదవులు సాధించిన యాదవ ముఖ్యులకు సన్మాన కార్యక్రమం జరుపబడునని తెలియజేశారు.

ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్, ప్రొఫెసర్ సింహాద్రి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తదితర ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిలభారత్ యాదవ్ మహాసభ నాయకులు తెల్లబోయిన వెంకటరమణ, పొదిలి సతీష్ దొంతబోయిన, యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాచబంటి పాపారావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దేగల సురేష్, వ వాకదాని రామకృష్ణ,గోపిదేశీ రాంబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- అన్ని విభాగాల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2022 మార్చి 31 వరకు సిఎంపిఎఫ్ జమ వివరాల పాసుబుక్కులు అందజేయాలి.
- పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి.
- ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కమిషనర్ కనకమ్మకు వినతి పత్రం అందజేత.

**మణుగూరు రూరల్ అక్టోబర్ 19 (విజయం న్యూస్):** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు 2022 మార్చి 31వ తేదీ వరకు సీఎం పిఎఫ్ బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి జమ వివరాల పాస్ బుక్ లు అందజేయాలని పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సీఎం పీఎఫ్ కమిషనర్ ఎం కనకమ్మకి ఏరియా సింగరేణి అధికారులు ఎండీరజాక్ పాషా, ఎస్ రమేష్, గుర్తింపు సంఘం నాయకులు వి ప్రభాకర్ రావు సమక్షంలో వినతి పత్రం అందజేశారు.

బుధవారం నాడు పివి కాలనీ కమ్యూనిటీ హాల్లో జరిగిన సింగరేణి కార్మికుల పెన్షన్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి ఎం పి ఎఫ్ కమిషనర్ కనకమ్మను నాయకులు కలిశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ మాట్లాడారు, సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు అనగా సివిల్ మరియు పర్చేస్, ఫారెస్ట్ విభాగాలలో సింగరేణి బెల్ట్ క్లీనింగ్,సివిల్, ప్రైవేట్ సెక్యూరిటీ, ఎస్ఎంఎస్,పారిశుధ్యం, వాషింగ్ ప్లాంట్, ఆయిల్ బ్యారెల్స్, స్టోర్స్, రోడ్స్ క్లీనింగ్, పార్కులు, సులబ్ కర్మచారి, ప్రైవేటు వైద్య సిబ్బంది, షేల్ పికింగ్, వ్యాగిన్ క్లీనింగ్, మొబైల్ క్రషర్స్, హెచ్ ఈ ఎం ఎం టెక్నీషియన్స్ ,ఎస్టిపి, సిల్ట్,నర్సరీ, గెస్ట్ హౌస్, స్విమ్మింగ్, కొరియర్, కోల్ షాంప్లింగ్, సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్,ప్రైవేటు కన్వీనియన్స్ వాహన, కోల్డ్ ట్రాన్స్ పోర్ట్, ఎక్స్ ప్లోజివ్స్ ,టిప్పర్, లోడర్, జెసిబి, వాటర్ స్ప్రింక్లర్, ట్రాక్టర్ డోజర్ డ్రైవర్లుగా సుమారు 18 వేల పైచిలుకు పొరుగు సేవల కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు వీరికి 2020 21, మరియు 2022 మార్చి వరకు పిఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్కులు అందజేయలేదు దయచేసి సత్వరమే పాస్ బుక్‌లు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరామన్నారు,అదే విధంగా ఈ క్రింది సమస్యలు కూడా




పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు,ఇంకా సీఎం పిఎఫ్ అమలు కానీ విభాగాలలో అనగా డ్రైవర్లు, సిల్ట్, నర్సరీ , సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులకు సీఎం పిఎఫ్ ఐడి నెంబర్ ఇవ్వాలి సీఎం పిఎఫ్ స్కీం అమలు చేయాలి,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్ రుణాలు ఇవ్వాలి ,అనారోగ్యంతో లేదా ఇతర కారణాలతో పని మానేసిన లేదా చనిపోయిన కాంటాక్ట్ కార్మికుల పిఎఫ్ వాపస్ జాప్యం లేకుండా చెల్లించాలి, అవగాహన లేక ఇంకా పెన్షన్ పొందని కాంటాక్ట్ కార్మికుల పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి. భవిష్య నిధిలో తన సొమ్ము ఎంత ఉన్నదో తెలుసుకునే విధంగా ఆన్లైన్లో అందుబాటులో ఉంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగోత్ మంగీలాల్, విద్యాసాగర్ ,మాలోత్ రవి ,జి సాయికుమార్ , కాంతా రావు, శ్రీకాంత్, శ్రావణ్ ,రాజ్ కొమరయ్య వినోద్, దేవేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.